ఈకాలం
THE HONEST TELUGU DAILY





# SMART MLA

# లౌక్యమెరిగిన నేత!

## విపక్షంలో ఉన్నప్పటికీ చకచకా నియోజకవర్గ పనులు

## సీఎం రేవంత్ రెడ్డి నోట పదేపదే "పాయల్" మాట

ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ ను తాజాగా అందరూ స్మార్ట్ ఎమ్మెల్యే అంటున్నారు.. ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుంచి అటు అసెంబ్లీలోనూ, ఇటు నియోజకవర్గంలోనూ స్మార్ట్ థింకింగ్స్ తో ముందుకెళ్తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో అత్యంత సాన్నిహిత్యం మెయింటైన్ చేస్తూ నియోజకవర్గం పనులన్నీ చకచకా చేసేస్తున్నారు. మన ఎమ్మెల్యే ఏ పార్టీలో ఉంటే ఏంటి? పనులైతే చేస్తున్నారుగా.. అంటూ నియోజకవర్గ ప్రజలు వాపోతున్నారు.

- Devender N, Eekalam News



ఈకాలం
THE HONEST TELUGU DAILY




# అధికార పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

## - ప్రచారంలో "బోరంచు"

అధికార పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తేనే గ్రామాల్లో అభివృద్ధి సాధ్యమవుతుందని తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి అన్నారు. మావల పంచాయితీ పరిధిలో ప్రచారం చేపట్టారు. అధికార పార్టీ బలపర్చిన మావల గ్రామపంచాయితీ సర్పంచ్ అభ్యర్థి ధర్మపురి చంద్రశేఖర్, 10వ వార్డు మెంబర్ కొత్తపల్లి అడేళ్లు, 8వ వార్డు బిరుకూరి లస్మన్న, 7వ వార్డు కళావతి గంగన్న, 9వ వార్డు మెంబర్ అభ్యర్థి ఆరె గంగన్న తరపున ప్రచారం చేపట్టారు. కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ కేటాయించిన గుర్తులకు ఓటువేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాల్సిందిగా కోరారు.





ఈకాలం

పారిశ్రామిక వేత్త బజరంగ్ లాల్ అగ్రవాల్ కు..

# సతీవియోగం!



AGED 70

ప్రముఖ పారిశ్రామికవేత్త బజరంగ్లాల్ అగర్వాల్ సతీమణి ఆశాదేవి అగర్వాల్ హైదరాబాద్ లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. మంగళవారం మధ్యాహ్నం ఒంటిగంటకు ఆదిలాబాద్ లో అంత్యక్రియలు జరగనున్నాయి. అగర్వాల్ ను ఆదిలాబాద్ మాజి మున్సిపల్ చైర్మన్ దిగంబర్ రావ్ పాటిల్, మాజి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ అధికారా ప్రతినిధి దుర్గం శేఖర్, ఓం సెట్, గోపి అగ్రవాల్ సెట్, సంతోష్ మితల్, మోహన్ అగ్రవాల్ సెట్, సురేష్ అగ్రవాల్ సెట్, కిషోర్ సెట్ తదితరులు పారమర్శించారు.

- Devender N, Eekalam News

ఈకాలం
THE HONEST TELUGU DAILY




# నేషనల్ స్విమ్మింగ్ పోటీలు నిర్వహిస్తాం!

## - జిల్లా అధ్యక్షులు సాయిని రవికుమార్






ఆదిలాబాద్ ఒకలేయ్ ఇంటర్నేషనల్ స్కూల్ స్విమ్మింగ్ పూల్లో రానున్న రోజుల్లో జాతీయస్థాయి స్విమ్మింగ్ పోటీలు నిర్వహిస్తామని స్విమ్మింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సాయిని రవికుమార్ అన్నారు. సోమవారం రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీల ప్రారంభోత్సవంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర స్విమ్మింగ్ అసోసియేషన్ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో రాష్ట్ర స్థాయి పోటీలను ఇక్కడ నిర్వహించామన్నారు. కార్యక్రమంలో తెలంగాణ స్విమ్మింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఉమేష్, కృష్ణమూర్తి, జిల్లా ఒలంపిక్ సంఘు అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి, జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ జక్కుల శ్రీనివాస్, జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ స్పోర్ట్స్ ఆఫీసర్ పార్థసారథి, అదిలాబాద్ జిల్లా స్విమ్మింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కొమ్ము కృష్ణ, చైర్మన్ ఆదిత్య ఖండేశ్కర్, ఉపాధ్యక్షులు మున్న, రాజు, శ్రీధర్, సాయి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

- Devender N, Eekalam News

